www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
గురువారం 3, జులై 2025
సంపుటి : 15
సంచిక : 241
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure



2

# హెల్త్ టూరిజం ఓ చాప్టర్



- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు.

# 3 రోజులైనా ఆచూకి లేదు?

- మంత్రి దామోదరను నిలదీసిన బాధిత కుటుంబాలు
- మినాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- బాధితులను సముదాయించిన మంత్రి
- ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది...

వార్త 2లో





సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా
సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్



బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు.

వార్త 2లో



# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు
ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

వార్త 2లో

వార్త 2లో



# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

# ఇంటర్ పూర్తికి పక్కా ప్రణాళిక

డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడి యట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.



వార్త 8లో



# లక్ష చొప్పున 33 కోట్లు మాఫీ

వార్త 4లో

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం

### క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే

### ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు

### ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం

### కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్చేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

### జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

### అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా

### సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. ÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్టాల్లో్ర కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు.

# 3 రోజులైనా ఆచూకి లేదు?





### మంత్రి దామోదరను నిలదీసిన బాధిత కుటుంబాలు

### మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక

### బాధితులను సముదాయించిన మంత్రి

### ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది...

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి





ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగు తున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# హెల్త్ టూరిజం ఓ చాప్టర్



### తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

### కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు

### బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

### నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ పోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు





వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేందప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు.

హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాల న్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# వరంగల్ ఆరేపల్లిలో బస్సులు ఆపాలని ధర్నా

## జనాలు ఎక్కినా, ఎక్కకున్న టికెట్ల ఫుల్

## టికెట్,ఉచిత ప్రయాణం బస్సులు, వేరు వేరుగా నిలుపాలి.బస్సులు పెంచాలి

## ఉచిత ప్రయాణం చేసే వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది తీరు మారాలి






**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ములుగు ప్రధాన రహదారి, ఆరేపల్లి వద్ద ఆర్టీసీ బస్సులు ఆగట్లేదని, ఆరేపల్లి వాసుల ఆందోళనకు దిగారు. గతంలో ఉచిత ప్రయాణం లేనపుడు ఇక్కడ బస్టాప్ ఉండేదని, ఇపుడు కూడా ప్రతి బస్సు ఇక్కడ ఆగి వెళ్లాలని స్థానికుల డిమాండ్ చేస్తూ ఆర్టీసీ, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. స్థానికుల రాస్తారోకో తో రోడ్డు పై నిలిచి పోయిన వాహనాలు. ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ఆర్టీసీ అంటే వారి కుటుంబానికి సంబంధించినదని, జనం ఉన్నా లేకపోయినా పూర్తి టికెట్లు కొడుతూ జనం ఉన్నచోట బస్సులు ఆపకుండా వారి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఏ బస్సు ఫ్రీ ఏది కాదు అసలు ఫ్రీ బస్సులు ఎన్ని ఎన్ని టికెట్ల కొడుతున్నారు.అన్ని కాకి లెక్కలు ఇదివరకు డబ్బులు ప్రయాణం ఉన్నపుడు టికెట్ తీసుకోకపోతే చెకింగ్ చేసి ఫైన్లు వేసే ఆర్టీసీ ఇపుడు జనం ఉన్న లేకున్నా పూర్తి టిక్కెట్లు అంటే కండక్టర్ కు ఎన్ని కొట్టాలనిపిస్తే అన్ని కొట్టి ఆక్యుపంచర్ పెంచుతూ జనాలకు బాగా సేవలు చేస్తున్నట్టు ప్రభుత్వం లెక్కలు చూపుతున్నది. అదే తరహా డబ్బులు తీసుకొని ప్రయాణం చేసే బస్సులు 10 దాక వస్తుంటే ఫ్రీ ప్రయాణం అనేటువంటి బస్సులు ఒక్కటి కూడా అందుబాటులో ఉండడం లేదు. ఆ ఉన్న ఒక్క బస్సులో మూడు బస్సులకు సంబంధించిన జనాలు ఎక్కేటువంటి పరిస్థితి ఉన్నది. దీనిని ఉచిత బస్సు అనాల్నా ప్రజలను లొల్లికి ఉసిగొలిపి జగడాలు పెట్టుకునే సర్వీస్ అనాలా ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోవాలి,ఇది సక్రమమైన పద్ధతి కాదు. సిస్టంపెడితే రాష్ట్రం లో సర్వీసులకు ఉచితంగా పెట్టాలి,లేకపోతే తీసెయ్యాలి.ఇదేంటి చాట్ల తవుడు పోసి కుక్కల కొట్లాట. జెర డామినేషన్ చేసేవాళ్ళు ఖద్దరు దుస్తులు దరించేవారీ ముందు మామూలుగా కనబడేవారు చులకనగా చూడబడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ఎం,డి సజ్జన్నార్. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఎవరికి ఉచితం ఇవ్వాలి ఎవరికి ఇవ్వొద్దు ఉచిత టికెట్ ప్రయాణం చేసేవారు ఏ బస్సులు ఎక్కాలి ఏవి ఎక్కద్దు అనేది స్పష్టంగా తెలియజేయాలి. అలా కాకుండా ఎవరు వస్తె మాకేంటి అన్ని టికెట్ల ఫిల్ చేస్తున్నామని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ జనం బస్సుల్లో ఎక్కిన ఏకకపోయినా టికెట్లు కొడుతూ ప్రజల డబ్బును వృధా చేస్తూ ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందని అబద్ధపు ప్రచారం చేసుకోవడం మంచి పద్ధతి కాదనీ బస్సులో ఉపయోగించుకుంటున్నటువంటి వారు కూడా ఎక్కువ శాతం సిరివంతులే పేదవారు రోజు ప్రయాణం చేయలేరని విషయాన్ని గ్రహించాలి. అలాగే వృద్ధులకు విద్యార్థులకు దారిద్రరేఖకు దిగువనున్న నిరుద్యోగులకు ఈటువంటి సౌకర్యం పెడితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది తప్ప మహిళలందరికీ అంటే అది ప్రభుత్వమే అర్థం చేసుకోవాలి.లేకపోతే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని ప్రజలు వాపోతున్నారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో ఇంకా అనేకం పునరావృతం కాకముందే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

# దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శిల అధ్యక్షతన వరంగల్ లోని కమ్యూనిటీ హాల్లో జరిగింనిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు అక్కినపల్లి యాదగిరి, రొయ్యల రాజు లు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. పెట్టుబడ్డిదారుల ప్రయోజనాల కోసం కార్మికులకు ఉన్న హక్కులను కాలరాస్తున్నారు పనిగంటలు పెంచడంతోపాటు కార్మిక వర్గాన్ని ఐక్యంగా లేకుండా నాలుగు లేబర్ కోడ్ లను బలిచ్చే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఏఐసిసీటియు రాష్ట్ర నాయకులు రమేష్ రాజా, రాజా మోహినుద్దీన్ హిందూ రాజయ్య మహంకాళి శ్రీనివాస్, కళావతి ,కళింగరాజు, పలు జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

## కలెక్టర్ డా సత్య శారద




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేసే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.కలెక్టరేట్లో విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తో కలిసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఇఓ ఆమోదంతో గవర్నింగ్ బాడీ రిజోల్యూషన్ ప్రకారమే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలన్నారు. పాఠశాలలో పాఠ్యపుస్తకా లు, స్కూల్ డ్రెస్సులు, షూస్ లాంటివి అమ్మకాన్ని నిషేధించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతోపాటు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని, బోగివిల్లా వంటి మొక్కలతో పాఠశాలల్లో ప్లాంటేషన్ చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ఫుడ్ కమిటీ చే చెక్ చేయించాలన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించుటకు ఇదివరకు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ సంవత్సరం నుండి నిర్వహిసామన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు సేవించకుండా నిఘా ఉంచడంతోపాటు ప్రతి పాఠశాలలో మాదకద్రవ్య వ్యతిరేక క్లబ్బులను ఏర్పాటుచేసి ప్రతివారం విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. యూనిసెఫ్ సహకారంతో నిర్వహిస్తున్న స్నేహ క్లబ్లను ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎన్సీఈఆర్టీ పుస్తకాలను వినియోగించి విద్యార్థులకు బోధించా లన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి అన్ని అమలయ్యేలా పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఈఓ జ్ఞానేశ్వర్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబోతు నరసింహారావుకి నివాళులర్పించిన తాతా మధు



**ఖమ్మం /అక్షిత బ్యూరో**

నేలకొండపల్లి మండలం అప్పలనరసింహపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నల్లబోతు నరసింహారావు దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య నంబూరి సత్యనారాయణ కోటి సైది రెడ్డి కోటి శ్రీనివాస్ రావు మరికంటి రేణు బాబు అనగాని నరసింహారావు బానోత్ శంకర్ వాజీద్ శీలం వెంకట నరసయ్య ప్రసాద్ విజయ్ ఉదయ్ యలమంద ప్రవీణ్ చుంచు నాగేంద్ర బాబు వీరేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గింజల నర్సిరెడ్డి అన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలంలోని రాయగూడెం బర్లగూడెం గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్ గింజల నర్సిరెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు మాలోత్ సరిరామ్ నాయక్ మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ మద్దినేని రమేష్ నల్లమోతు లక్ష్మయ్య దమ్మాలపాటి సత్యం చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్ గుగులోత్ రవి పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు బానోతు ధాన్య ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**





పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ మహేందర్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే%ా% ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 9 వేల కోట్ల రైతు భరోసా 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు.గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాధపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్ సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా పరిశుభ్రంగా ఉండాలని అందరూ సంతోషంగా ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల మత రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు జెడ్పీ సిఈఓ దీక్షా రైనా ఆర్డీఓ నరసింహా రావు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి ఇఇ పవార్ రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత ఎంపిడివో అశోక్ కుమార్ ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

## ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్,ఖమ్మం పోలీస్ కమీషనరేట్,మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫి, వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుందనీ. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్కు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అభివృద్ధినే ప్రజలు ఇష్టపడుతారు

## సంపాదకీయం...

'ఇదే కాళేశ్వరం ప్రాజెక్టు మరో దేశంలో నిర్మిస్తే ప్రజలు జేజేలు కొట్టేవారు. కానీ, ఇంతటి బహుళార్థక ప్రాజెక్టు ఇక్కడ నిర్మిస్తే, ఇక్కడ కూలేశ్వరం అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ మాటల్లో నిజమున్నది. అభివృద్ధి అనేది నిత్య నూతనం. ప్రభుత్వాలు మారుతుంటాయి. నాయకులూ మారుతారు. వ్యవస్థ శాశ్వతం కాబట్టి ప్రజలకు శాశ్వతకాలం ఉండే అభివృద్ధిని చూపించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వానికి పట్టం కడతారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే రవాణా రంగానికి సంబంధించిన రోడ్లు, హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, దవాఖానలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలతో పాటుగా ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్తు మొదలైనవి.ఆసియా ఖండంలోని దేశాలు చైనా, జపాన్, సింగపూర్‌లో జరిగిన అభివృద్ధి గురించి మనం గొప్పగా చెప్పుకొంటాం. ఆసియా ఖండంలోనే ఉన్న పాక్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ గురించి కూడా మాట్లాడుకుంటూ ఛీ ఛీ అంటుంటాం. ఎందుకు ఇలా అంటే చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. 143 కోట్ల జనాభా ఉన్న చైనా 17.79 లక్షల కోట్ల జీడీపీతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఇండియా జీడీపీ 3.57 లక్షల కోట్లు మాత్రమే. చైనాలో మౌలిక సదుపాయాలైన నిర్మాణ ప్రాజెక్టులు అనేకం ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడే విశాలమైన రోడ్లు, వంతెనలు, గంటకు 500 కిలోమీటర్ల వేగంతో నడిచే బుల్లెట్ రైళ్లు, ఆధునిక రీతిలో నిర్మించిన విమానాశ్రయాలు, పెద్ద పెద్ద ఓడరేవులతో ప్రపంచాన్ని శాసించే దిశగా చైనా పరుగులు పెడుతున్నది.మేడ్ ఇన్ చైనా ఉత్పత్తులతో గుండుసూది మొదలు ప్రపంచ జనావళికి అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులను చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నది.



ఈ రోజు అమెరికాను శాసించే దిశగా చైనా ఉన్నది. కారణం 'నా దేశం.. నా దేశాభివృద్ధి..' అనే భావన అక్కడి ప్రజల్లో నాటుకొని ఉన్నది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అణుబాంబుల దాడుల్లో హిరోషిమా, నాగసాకి పట్టణాలు ధ్వంసమైనా నిలదొక్కుకొని ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో జపాన్ అగ్రభాగంలో ఉన్నది. జపాన్‌లో తయారవుతున్న సోని, పానాసోనిక్, తోషిభా, షార్ప్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు ప్రపంచం మొత్తం వాడుతున్నారు. కాసియో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు ఈ రోజుల్లో ఫ్యాషన్. కెనాన్ జిరాక్స్ మిషన్ లేని నగరం లేదు. ప్రజలు వాడే కెమెరాలు, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లలో ఎక్కువ భాగం జపాన్ ఉత్పత్తులే. ప్రజలు వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు బ్యాటరీలు, ఛార్జర్లు కూడా జపాన్ దేశం తయారు చేసినవే. కారణం నా దేశం%ా% నా దేశాభివృద్ధి.ఇక సింగపూర్ అభివృద్ధి అందరికీ తెలిసిందే. చిన్న దేశమైనా అక్కడి ప్రజల క్రమశిక్షణకు ప్రపంచ దేశాలే అబ్బురపడుతాయి. పైన చెప్పిన ఈ మూడు దేశాల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు. తమ దేశం గురించిన ఆలోచనలే చేస్తారు. అక్కడ కూడా ప్రభుత్వాలు మారినా ప్రజల ఆలోచనలు అభివృద్ధి వైపే ఉంటాయి. కాబట్టి కొత్త ప్రభుత్వాలు వచ్చి రావడంతోనే గత ప్రభుత్వాలు చేసిన పనులపై విచారణలు చేస్తూ, కమిటీలు వేస్తూ, కాలయాపన చేస్తూ కల్లబొల్లి మాటలు మాట్లాడవు.ఇక్కడ అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో హైదరాబాద్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు, రోడ్లు, వంతెనలు, ఐటీ హబ్స్, అండర్‌పాస్‌లు చూసి నగరంలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్‌ను గెలిపించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పేరొందిన గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, కోకాపేటలోని ఆకాశ హర్మ్యాలు విదేశీ నగరాలకు తీసిపోవు. ఇక్కడున్న అనేక ఐటీ పార్కులు, షాపింగ్ సెంటర్లు, దవాఖానలు, పాఠశాలలు అన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మితమైనవే. లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఈ ప్రాంతాల్లోనే పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన అనేక ఐటీ పరిశ్రమల్లో వేలమంది పనిచేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయి.ఇక గ్రామీణాభివృద్ధికి వస్తే బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జిల్లాల సంఖ్య పెరిగి పట్టణీకరణ విస్తృత స్థాయిలో పెరిగిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి విపరీతంగా పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అందనంత స్థాయిలో అభివృద్ధి చెందింది. భూముల ధరలు వంద శాతం పెరిగాయి. కారణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. తెలంగాణ ప్రజల బాగు చూడాలనేది కేసీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనలోనే ఆయన అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అమలుచేశారు. డబ్బులు లేవని ఆయనెప్పుడూ ప్రజల ముందు మొర పెట్టుకోలేదు. మాటల గారడీలో ప్రజలు ఇంకా ఏదో మహాద్భుతాన్ని ఊహించుకొని ప్రస్తుత ప్రభుత్వానికి ఓటేస్తే గత ఏడాదిన్నరగా ఒక్క పరిశ్రమ, ఒక్క శాశ్వతమైన ప్రాజెక్టు లేదు.

తాత్కాలిక పథకాల కన్నా శాశ్వత పథకాలను ప్రజలు ఇష్టపడుతారు. నాటి కాంగ్రెస్, టీడీపీకి పూర్తి భిన్నంగా ఆలోచించి రూపొందించిన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. ప్రజలు తాము ఏమి కోల్పోయామో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నాటి తెలంగాణను, నేటి తెలంగాణతో పోల్చి చూసుకుంటున్నారు.

# లక్ష చొప్పున 33 కోట్లు మాఫీ

### 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి

### పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకున్న రూ. లక్ష వరకు రుణాలు (అసలు, వడ్డీ కలిపికే) మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫీని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర్డర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్ల చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి

శ్రీశైలం, అక్షిత ప్రతినిధి :

శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



రామన్నపేట అక్షిత ప్రతినిధి







ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం రామన్నపేట మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారులతో మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తి చేసినందుకు లబ్దిదారులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. వర్షాలు పడుతున్నందున ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇండ్లకు అవసరమైన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.ఎంత తొందరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం రామన్నపేట మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులైన కల్వల చిన్నమ్మ కు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం లో బాగంగా ఈ రోజు ఆమె ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రీ, ఎం.పి.డి.ఓ యాకుబ్ , సంబంధిత అధికారులు ఉన్నారు.

# మేడారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మేడారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణారావు,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మాజీ నీటి సంఘం చైర్మన్ పారేపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధి దారులైనటువంటి పల్లా అనిల్ తండ్రి అంజయ్య రెండు చెక్కులు కలిపి 64,500 మరియు వనం నాగయ్య తండ్రి హనుమంతు 30,000 రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం నేరేడుచర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మాట్లాడుతూ...నేరేడుచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి సహకారంతో భారీ నీటిపారుదల శాఖ%ఆ%హార పౌర సరఫరాల శాఖ మంత్రి మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అతి త్వరగా లబ్దిదారులకు అందజేశారని కొనియాడారు.అదే విధంగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకు ప్రవేశపెట్టని సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదవాడి కుటుంబంలో ఆనందాన్ని వెలిగేలా కృషి చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వారు అధికారంలో ఉన్న ఏ రాష్ట్రాలలో కూడా ఇంతవరకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టకుండా ఈరోజు కేంద్ర గవర్నమెంట్ ఇస్తుందని చెప్పుకోవడానికి బిజెపి నాయకులకు,బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనల మేరకు కేంద్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రయోజులు వెనకకు తీసుకుందని అది కాంగ్రెస్ పార్టీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,ఎస్సీ సెల్ నాయకులు గొట్టిముక్కల ముక్కంటి,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సంకబుడ్డి సురేష్,పల్లా అంజయ్య,మామిడి నరసయ్య,మండలి సైదులు,సోము జాను,పగిడి శ్రీనివాస్,పేరబోయిన శ్రీనివాస్,మామిడి గంగయ్య,మీసాల రాములు,కటికోల పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ఆట



# 153 ఏళ్ల మైదానంలో గెలుపు అందని ద్రాక్షే..

**అక్షిత ప్రతినిధి :**

జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభమయ్యే ఎడ్జ్‌బాస్టన్‌కు టీమ్ ఇండియా కారవాన్ ఇప్పుడు చేరుకుంది. లీడ్స్‌లో జరిగిన చివరి టెస్ట్‌లో ఓడిపోయిన తర్వాత, ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం టీమిండియాకు కీలకమైనదిగా మారింది. కానీ, అతిపెద్ద అడ్డంకి ఏమిటంటే ఇవి ఇంగ్లాండ్ మైదానాలు. ఇక్కడ టీమిండియాకు విజయం అందని ద్రాక్షలా మారింది. దీంతో ఎడ్జ్‌బాస్టన్ పేరు వింటేనే భారత జట్టు భయపడుతోంది. ఈ క్రమంలో ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేయడం ద్వారా టీమ్ ఇండియా చరిత్ర సృష్టిస్తుందా? ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ గెలిచిన మొదటి ఆసియా జట్టు అవుతుందా? లేదా అనేది చూడాలి. ఎడ్జ్‌బాస్టన్ మైదానం చరిత్ర 153 సంవత్సరాల నాటిది. ఈ మైదానంలో టీం ఇండియా ఆడి 58 సంవత్సరాలు అయింది. 1967లో భారత్ ఇక్కడ తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్టుల్లో ఇతర ఆసియా జట్ల పరిస్థితి కూడా టీమిండియా మాదిరిగానే ఉంది. అది పాకిస్తాన్ అయినా లేదా శ్రీలంక అయినా. పాకిస్తాన్ కూడా ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 5 ఓడిపోయింది. 3 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. శ్రీలంక ఎడ్జ్‌బాస్టన్‌లో 2 టెస్టులు ఆడింది. రెండింటిలోనూ ఓడిపోయింది. ఇక ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ రికార్డు ఎలా ఉందో ఓసారి చూద్దాం. ఆతిథ్య జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో విజయాలతో దూసుకెళ్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ 56 టెస్టులు ఆడింది. అందులో 30 గెలిచింది. అదే సమయంలో 11 మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఇంగ్లాండ్ 15 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ముందుగా బౌలింగ్ చేసిన జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. ఇక్కడి పిచ్ బ్యాటింగ్‌కు గొప్పగా ఉండటం వల్ల కావొచ్చు. దీని కారణంగా స్కోరును ఛేదించడం ఇక్కడ సులభం. సరళంగా చెప్పాలంటే, ఈ 153 ఏళ్ల నాటి మైదానంలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టు అత్యధిక సార్లు గెలిచింది. 1902, 2024 మధ్య ఎడ్జ్‌బాస్టన్ గణాంకాలను పరిశీలిస్తే, ముందుగా ఫీల్డింగ్ చేసిన జట్టు ఈ మైదానంలో ఎలా ఆధిపత్యం చెలాయించిందో మనం చూడొచ్చు. ఈ కాలంలో, ఇక్కడ ఆడిన 56 టెస్ట్‌లలో, ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు 18 సార్లు గెలిచింది.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్

**అక్షిత ప్రతినిధి :**

సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్?తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్?కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %బూా%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.





# భారీ నష్టాల్లో సిగాచి షేర్లు..

## వరుసగా రెండోరోజూ పతనం ఔషధ రంగ భారీ నష్టాల్లో సిగాచి షేర్లు.. వరుసగా రెండోరోజూ పతనం

## మరో 6% దిగజారిన విలువ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఔషధ రంగ సంస్థ సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోగల పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సిగాచి ఫార్మా రసాయన ఉత్పాదక కేంద్రంలో సోమవారం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ప్లాంట్‌లోని రియాక్టర్ పేలుడు ధాటికి అక్కడ పనిచేసే కార్మికులు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన సంగతీ విదితమే. ఈ క్రమంలోనే దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆ కంపెనీ షేర్ల విలువ పడిపోతూ ఉన్నది. మంగళవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో 5.57 శాతం క్షీణించి రూ.46.07 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 8.36 శాతం దిగజారి రూ.44.71 వద్దకు చేరడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లోనూ 5.76 శాతం పతనమై రూ.45.95 వద్ద నిలిచింది. సోమవారం కూడా బీఎస్ఈలో 11.58 శాతం, ఎన్ఎస్ఈలో 11.19 శాతం నష్టపోయినది తెలిసిందే. ఇంట్రా-డేలోనైతే కంపెనీ షేర్లు గరిష్ఠంగా 14.82 శాతం పతనాన్ని చవిచూశాయి.

## 3 నెలలు బంద్..

ఓ ఇండస్ట్రీలో జరిగిన ప్రమాదం కారణంగా ఈ స్థాయిలో చనిపోవడం తెలంగాణలోనేగాక, ఉమ్మడి ఏపీ చరిత్రలోనూ ఇదే తొలిసారి అంటున్నారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో ప్లాంట్ కార్యకలాపాలను పునరుద్ధరించాలంటే దాదాపు 90 రోజులు పడుతుందని యాజమాన్యం చెప్తుండటం.. ప్రమాద తీవ్రతకు అద్దం పడుతున్నది. కాగా, పేలుడు కారణంగా ధ్వంసమైన పరికరాలు, నిర్మాణాలను పునర్నిర్మించాలంటే సమయం పట్టనున్నది. అప్పటిదాకా ఇక్కడ ఉత్పత్తి ఆగిపోయినట్టే. ఇక విచారణలు, బాధ్యులపై చర్యలు ఇలాంటివన్నీ కూడా ఇన్వెస్టర్లను పెట్టుబడుల ఉపసంహరణకు ఉసిగొల్పుతున్నాయని మార్కెట్ వర్గాలు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నాయి. యాక్టీవ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ), ఇంటర్మీడియెట్స్, ఎక్సీపియెంట్స్, విటమిన్-మినరల్ బ్లెండ్స్ తయారీతోపాటు ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్ (ఓఅండ్ఎం) సర్వీసులను సిగాచి ఇండస్ట్రీస్ అందిస్తున్నది. మరోవైపు నష్టాల నుంచి కోలుకుని బీఎస్ఈ సెన్సెక్స్ 90.83 పాయింట్లు పెరిగి 83,697. 29 వద్దకు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 24.75 పాయింట్లు అందుకుని 25,541.80 వద్దకు చేరాయి.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. గత నెలకుగాను రూ.1.84 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,73,813 కోట్లతో పోలిస్తే 6.2 శాతం అధికమయ్యాయి. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూలయ్యాయి. దీంట్లోభాగంగా జూన్ నెలలో వసూలైన రూ.1.84 లక్షల కోట్లతో దేశీయ లావాదేవీలు 4.6 శాతం అధికమై రూ.1.38 లక్షల కోట్లు నమోదు కాగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే జీఎస్టీ 11.4 శాతం ఎగబాకి రూ.45,690 కోట్లకు చేరుకున్నాయి. ఈ జీఎస్టీ వసూళ్లలో స్థూల సెంట్రల్ జీఎస్టీ కింద రూ.34,558 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.43,268 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.93,280 కోట్లు వసూలయ్యాయి. దీంతోపాటు సెస్ రూపంలో రూ.13,491 కోట్లు వసూలయ్యాయి. రిఫండ్ రూపంలో రూ.25,491 కోట్లు చెల్లించింది.



# ఖమ్మం రూరల్ ఏసీపి కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నూతన కార్యాలయం ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు ఏసీపిలు తిరుపతిరెడ్డి రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

# పేదవారి గుడిసెకు 3 లక్షలు చెల్లించి బలవంతంగా కాలిచేయిస్తున్న కబ్జాదారులు..

### బసవ తారక్ నగర వాసులకు అండగా ఉంటాము – బీసీ కులాల సంక్షేమ సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



బలవంతుడు అనుకుంటే ఏదైనా సాధ్యమే అనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. పేదలు నివశిస్తున్న విలువైన స్థలం పై కబ్జాధారులు కన్ను పడింది. అంతే శతవిధాలా దాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల గచ్చిబౌలి డివిజన్ లోని గౌలిదొడ్డి బసవ తారక నగర్ లో గత 40 సంవత్సరాలుగా వివిధ జిల్లాల నుండీ ప్రజలు వలస వచ్చి గుడిసెలు వేసుకొని కూలి నాలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం కొన్నిరకాల సౌకర్యాలు కూడా కల్పించింది. మీటర్లు, ఓటర్ ఐడి కార్డులు, ఆధార్ కార్డులు ఇక్కడే ఉన్నాయి.గత కొన్ని సంవత్సరాలనుండి ఇక్కడే నివసిస్తున్న వీరి గుడిసెలపై కొందరి కబ్జాదారుల కన్నుపడింది. అంతే వీరిని ఇక్కడ నుండి తరలించి కబ్జా చేయాలనీ వీరిపై తరుచు దాడులు చేస్తున్నారు.

**బిఆరెస్ హాయా లో......**

గత బిఆరెస్ ప్రభుత్వ హాయా%శీ% లో దౌర్జన్యంగా కాలి చేయాలనీ చూడగా ప్రతిపక్షాలు గుడిసె వాసులకు అండగా ఉండడం తో వెనక్కి తగ్గారు. మరో సారి ఇలాగే చేయాలని చూడగా వారు తీవ్ర%శీ%గా వ్యతిరేకించగా డబుల్ బెడ్ రూమ్ లు కేటాహిస్తామని కొందరిని తరలించారు. ఇప్పుడు తాజాగా మిగిలిన వారిని కూడా కాలి చేయించేందుకు స్థానిక నాయకులను అడ్డం పెట్టుకొని గుడిసెకు 3 లక్షల చొప్పున చెల్లిస్తాం, లేదంటే అవికూడా దక్కవంటూ బె దిరింపులకు దిగడం తో చేసేదేమి లేక కొందరు అవి తీసుకొని వెళ్ళిపోయారు. ఇంకా మిగిలిన వారిని కూడా తీవ్ర భయాందోళనకు గురి చేస్తూ, గుడిసెలు కాలి చేసి వెళ్ళిపోవాలని ఒత్తిడి తెస్తున్నారు.

**వీరికి వామ పక్షాలు, బీసీ కులాల సంక్షేమ సంఘం నాయకుల మద్దతు....**

కోట్ల విలువ చేసే పేదల గుడిసె స్థలాలను కాజెయడానికి ప్రయత్నిస్తున్న కబ్జాదారులను అడ్డుకోవడానికి గుడిసె వాసులకు మద్దతుగా సిపిఎం, సీపీఐ పార్టీలు మద్దతు నిలువగా బుధవారం రోజు బీసీ కులాల సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకెట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు అర్. కే. సాయన్న, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కృష్ణ లు బసవ తారక్ నగర్ బస్తీని సందర్శించి వారికీ మద్దతుగా ఉంటామని తెలిపారు. మీరు ఎవరికీ భయప దకూడదని, మీకు అండగా మేముంటామని భరోసానిచ్చారు. బీసీ జె. ఏ. సి తరుపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఎట్టి పరిస్థితి లో మీకు ఇవే స్థలాలు దక్కెవిధంగా చూస్తామని, మీ సమస్య కలెక్టర్, అర్ ఢీ ఓ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. వెనుక ఉండి నడిపిస్తున్న కబ్జా దారుల ఆటలు సాగవని, అలాంటి దురాలోచనను కబ్జాధారులు విరమించుకోవాలని హెచ్చరించారు.

## మాజీ ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్ కు మాతృవియోగం



చేర్యాల, అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ వారి మాతృమూర్తి సుంకరి నరసవ్వ (61) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కాంగ్రెస్ చేర్యాల మండల, పట్టణ శాఖ అధ్యక్షులు కొమ్మురవి, దాసరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు, ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మరియు మాజీ కౌన్సిలర్లు, పి ఎసిఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా పార్టీల గ్రామ మరియు మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# తెలుగు సీరియల్స్‌లో ఇళ్ల రంగులతో.. ఏషియన్ పెయింట్స్ 'ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ'

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రజల దైనందిన జీవన శైలిలో టెలివిజన్ సీరియల్స్ ఒక భాగం. ఇవి సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. నూతన జీవన విధానానికి దారి చూపుతున్నాయి. దీనిని గుర్తించిన ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ ఎమల్షన్ గ్రుహశోభ పేరుతో ఒక విభిన్నమైన కలర్ షేడ్ గైడ్‌ను ప్రారంభించింది. ఈ గైడ్ ప్రజల ఆదరణ పొందిన తెలుగు సీరియల్స్‌లో కనిపించే ఇంటి రంగుల ఆధారంగా రూపొందించారు. 80 ఏళ్లుగా భారతీయుల ఇళ్ల అందాన్ని పెంపొందిస్తూ వస్తున్న ఏషియన్ పెయింట్స్ ఈ గ్రుహశోభ ద్వారా తెరపై కనిపించే ఇళ్ల వాస్తవిక రంగులను ప్రతి ఇంటిలోకి తీసుకొస్తుంది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ గైడ్ వినోదాన్ని, ఇంటి అలంకరణను ప్రతి ఇంటికి సరికొత్త శోభను తీసుకొస్తుంది. ట్రాక్టర్ ఎమల్షన్ గ్రుహశోభ అనేది ఎంతో కష్టపడి రూపొందించిన ప్రత్యేక రంగుల గైడ్. ఇది రాష్ట్రంలో అత్యధికంగా వీక్షించబడే తెలుగు టీవీ సీరియల్స్ సెట్ల నుంచి, వాటిలో ప్రధాన పాత్రధారులైన ఆదరణ పొందిన మహిళల నుంచి ప్రేరణ పొందింది. స్టార్ మా నెట్ వర్క్ కార్తీకదీపం 2లో దీపా, గుండె నిండ గుడి గంటలులో మీనా, ఇంటింటి రామాయణంలో అవని వంటి ప్రముఖ పాత్రల ఆధారంగా రూపొందించిన ఈ గైడ్ నేటి ట్రెండింగ్ కలర్ ప్యాలెట్లను సులభంగా అనుభవించగలిగేలా అందిస్తోంది.ఈ మూడు ప్రధాన ప్రైమ్ టైం సీరియల్స్ ప్రతి నెల 62 శాతం ప్రజలకు చేరతున్నాయి. సుమారు 5.5 కోట్ల మంది వీక్షకులు చూస్తున్నారు. ఇవి తెలుగు వారి జీవన శైలిలో స్టార్ మా నెట్ వర్క్ భాగమయ్యాయి. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగ్లే మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్‌లో రంగు అనేది కేవలం





అలంకరణ అంశంగా మాత్రమే చూడమన్నారు. భావోద్వేగపూరితంగా, సాంస్కృతికంగా కూడా భావిస్తామన్నారు. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ ద్వారా మరింత అర్థవంతంగా మార్చామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు ఇది ఒక సన్నిహిత గైడ్‌గా ఉంటుందన్నారు. ఏషియన్ పెయింట్స్? సొంతమైన ఇంటీరియర్ పెయింట్ ట్రాక్టర్ ఎమల్షన్ ఆధునిక ఇళ్లకు అనుకూలంగా, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ఉత్తమ ఎంపికగా నిలుస్తోందన్నారు. రంగు మసకబారకుండా ఉండే లక్షణం, నాలుగేళ్ల వారంటీ వంటి విశేషాలతో ఇది తెలుగు ఇళ్ల డెకర్‌లో నమ్మకమైన పేరుగా నిలిచిందన్నారు. 2000 పైగా షేడ్స్, అనేక ఫినిష్ వేరియంట్లతో ట్రాక్టర్ ఎమల్షన్ వినియోగదారులకు అందుబాటులో ఉందన్నారు. ఈ నమ్మకాన్ని మరింత ముందుకు తీసుకొచ్చేలా గృహశోభ గైడ్ రూపుదిద్దుకుందని తెలిపారు. ఇందులో 65 ప్రత్యేకంగా ఎంపిక చేసిన రంగుల కలయికలు కలవన్నారు. గదుల వారీగా స్టెన్సిల్ డిజైన్లు, అలంకరణ సూచనలు, రూపకల్పనలో ఉపయోగపడే మార్గదర్శకాలతో కూడిన సమగ్ర పుస్తకంగా ఇది తయారైందన్నారు. వినియోగదారులు తమ కలల ఇంటిని ఎలా ప్లాన్ చేసుకోవాలి, ఊహించుకోవాలి, డిజైన్ చేయాలో ఇందులో కలదన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఏషియన్ పెయింట్స్‌కు ప్రాధాన్య మార్కెట్లుగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటులు ప్రేమి విశ్వనాథ్, అమూల్య గౌడ, పల్లవి రామిశెట్టి మాట్లాడుతూ గృహశోభ ఒక అద్భుతమైన ఆవిష్కరణ అన్నారు. ఇంటికి సరైన రంగులను ఎంపిక చేయడం చాలా సార్లు అయోమయంగా ఉంటుందన్నారు. కానీ మనం ప్రతిరోజూ చూస్తున్న టీవీ సీరియల్స్ ద్వారా రంగుల కలయికలు నిజంగా ఎలా కనిపిస్తాయో? చూడడం, ఈ ప్రక్రియను సులభంగా మార్చుతుందన్నారు. , ఏషియన్ పెయింట్స్ డీలర్ అవుట్‌లెట్లలో ఫిజికల్ కాపీని పొందవచ్చు. లేదా అని టైప్ చేసి 56161 నెంబరుకు ఎస్ఎంఎస్ పంపితే, షేడ్ గైడ్‌ను వారి ఇంటికే పంపిస్తారు. గృహశోభ డిజిటల్ షేడ్ గైడ్‌ను ఏషియన్ పెయింట్స్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో Asian Paints Gruhashobha అని సెర్చ్ చేసి సులభంగా పొందవచ్చు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పరిధిలోని ఎస్ఐ నిరేష్ బుధవారం బండపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి తెలిపారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు గ్రామస్తులు సహకరించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో ఘనంగా అందాల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**జనగామ/**



నేటి సమాజంలో మానవత్వ విలువలు కనుమరుగయ్యాయి...ఒకరికి ఒకరు సహాయం చేయడంలో విఫలం ఐతున్న రోజుల్లో... పేదవారి పెళ్లికి పుస్తె మట్టలు... అంత్యక్రియలకు ఆర్థిక సహాయం... అన్ని వర్గాల పేదలకు ఆపదలో మేము ఉన్నామంటూ... రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సహాయం చేస్తున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్ రెడ్డి... జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తో పాటు ఇతర మండలాలలో ఫౌండేషన్ ఆదేశాల మేరకు... సామాజిక సేవ చేస్తున్నటువంటి ఆముదాల భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా... పలు ప్రజాసంఘాలు వాస్విక్ ఫౌండేషన్ సేవలు తీసుకున్నటువంటి కుటుంబ సభ్యులు భూపాల్ రెడ్డికి... జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... వాస్విక్ ఫౌండేషన్ లో చేరి పేదవారికి సేవ చేయడంలో ఎంతో సంతోషమని... మానవసేవే మాధవసేవ అని భూపాల్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే పల్ల ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో బుధవారం చేర్యాల పట్టణ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యేను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో చేర్యాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు బిఆర్ఎస్ వి పట్టణ అధ్యక్షులు, వివిధ వార్డుల అధ్యక్షులు, తదితర నాయకులు, ఉన్నారు.



# సైబరాబాద్ కమిషనర్ చేతుల మీదుగా పురస్కారాలు..

### సంచలన కేసుల చేదనలో మేడ్చల్ పోలీసుల ప్రతిభకు బహుమతులు అందజేత సైబరాబాద్ సిపి.



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ జోన్ పరిధిలో ఇటీవల జరిగిన అనేక సంచలనాత్మక హత్యలు, దొంగతనాలు, డబుల్ మర్డర్ కేసులను సమర్థవంతంగా ఛేదించిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలకు గుర్తింపుగా, వారిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి నగదు బహుమతులతో అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, కేసులను ఛేదించడంలో కీలకంగా పని చేసిన పోలీసుల కృషిని ప్రశంసిస్తూ, కమిషనర్ వారు ప్రతి ఒక్కరికి రూ. 5000 చొప్పున నగదు బహుమతులను అందజేశారు.పోలీసులు సాంకేతిక ఆధారాలను వినియోగిస్తూ.సీసీటీవీ ఫుటేజ్, కాల్ డేటా రికార్డులు సి డి ఆర్ఎస్ నిఘా సమాచారం ఆధారంగా నిందితులను వేగంగా గుర్తించి అరెస్ట్ చేయడంలో చూపిన నైపుణ్యం పోలీస్ విభాగానికి గర్వకారణంగా నిలిచింది. మేడ్చల్ పోలీసుల సుదీర్ఘ అన్వేషణ, సమన్విత కృషితో ఈ కేసులు కొద్దిసేపు అంతులేని చిక్కుల్లో ఉన్నా, తక్కువ సమయంలోనే విజయవంతంగా ఛేదించబడ్డాయి.

# నోట్ బుక్స్ పంపిణీ

**అక్షిత న్యూస్ అనంతగిరి**





అనంతగిరి మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు బ్యాగులను పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు,పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్,ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్,సీఆర్పి వెంకటరమణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం

**అక్షిత న్యూస్ అనంతగిరి**





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com








# ఫ్యాన్సీ రేటుకి వార్ 2 తెలుగు స్టేట్ రైట్స్ దక్కించుకున్న ప్రముఖ నిర్మాత..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ 'వార్ 2 చిత్రంతో హిందీ చలన చిత్రసీమకు పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌తో పాటు గ్రీక్ గాడ్ ఆఫ్ బాలీవుడ్ హృతిక్ రోషన్ కూడా నటిస్తున్నారు. ఎన్టీఆర్ వలన ఈ సినిమాకి సౌత్ ఇండియాలో ఫుల్ క్రేజ్ రాగా, నార్త్‌లో హృతిక్ రోషన్ వలన వచ్చింది. దేవర తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు సైతం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలలో ఈ సినిమాని డిస్ట్రిబ్యూట్ చేయడానికి చాలా మంది పోటీ పడ్డారు. అయితే అందరి కంటే నాగ వంశీ ఒక అడుగు ముందుకి వేసి రైట్స్ దక్కించుకున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కి సంబంధించిన ఎస్. నాగవంశీ ఈ సినిమా తెలుగు హక్కులను రూ.80 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సినీ వర్గాల్లో టాక్. ఇది ఈ మధ్య కాలంలో ఒక హిందీ సినిమా తెలుగు రైట్స్‌కు దక్కిన అత్యధిక ధరగానే చెప్పాలి. సౌత్ మార్కెట్‌పై బాలీవుడ్ నిర్మాతలకు ఉన్న నమ్మకాన్ని ఇది మరోసారి రుజువు చేస్తోంది. ఇదే సమయంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' చిత్రం కూడా అదే రోజు విడుదల కానుంది. ఈ సినిమా తెలుగు హక్కులు రూ.50 కోట్లు పలికినట్టు సమాచారం. ఈ రెండు భారీ సినిమాలకి ఆగస్ట్ 14న బాక్సాఫీస్ దగ్గర గట్టి ఫైటే ఉంటుంది.



# దేశ రాజధానిలో పెద్ది హంగామా

కేవలం ఒక్క గ్లింప్స్‌తో 'పెద్ది' సినిమా గురించి ప్రపంచం మాట్లాడుకునేలా చేశారు దర్శకుడు బుచ్చిబాబు సానా. రెండు చేతులతో రామ్‌చరణ్ క్రికెట్ బ్యాట్ హ్యాండిల్‌ని బలంగా పట్టుకొని, ఫ్రెంట్ కొచ్చి.. దాన్ని నేలపై గుద్ది మరీ బంతిని బాదిన షాట్ ఏదైతే ఉందో.. ప్రస్తుతం ఆ షాట్ ప్రపంచవ్యాప్తంగా ఓ సంచలనం. కొందరైతే ఆ షాట్‌ని అనుకరిస్తూ ఇన్‌స్టాలో రీల్స్ కూడా చేస్తున్నారు. 'పెద్ది' గ్లింప్స్ దెబ్బ అలా ఉందన్నమాట. ప్రస్తుతం ఈ పాన్ ఇండియా సినిమాకోసం సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. క్రీడా నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో రామ్‌చరణ్ ఊరమాస్ అవతారంలో ప్రేక్షకుల్ని థ్రిల్ చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా చాలావరకూ చిత్రీకరణ పూర్తి చేసుకున్నది. నెక్ట్స్ షెడ్యూల్‌ని ఈ నెల 12 నుంచి మేకర్స్ మొదలుపెట్టబోతున్నారు.ఢిల్లీలో జరిగే ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. ఈ షెడ్యూల్‌లోనే రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై కొన్ని రొమాంటిక్ సీన్స్ కూడా తీస్తారని సమాచారం. పనిలోపనిగా ఒకట్రెండు పాటల్ని కూడా షూట్ చేస్తారట. ఈ సినిమాకు ఇంకా 40రోజుల షూటింగ్ మాత్రమే బ్యాలెన్స్ ఉంది. ఆగస్ట్ వరకూ జరిగే ఈ షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుందని, త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభిస్తామని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న ఈ పాన్ ఇండియా సినిమా విడుదల కానుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, ఎడిటింగ్: నవీన్ నూలి, నిర్మాత: వెంకటసతీష్ కిలారు, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.



# జానకి పేరులో అభ్యంతరం ఏమిటి?

## సెన్సార్ బోర్డ్‌ను ప్రశ్నించిన కేరళ హైకోర్టు

అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపీ ప్రధాన పాత్రల్లో నటించిన కోర్ట్‌రూమ్ డ్రామా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా టైటిల్‌పై తలెత్తిన వివాదం మరింత తీవ్రమవుతున్నది. ఈ సినిమా టైటిల్‌లోని 'జానకి' అనే పేరుపై కేంద్ర సెన్సార్ బోర్డ్ అభ్యంతరం తెలియజేస్తూ.. చిత్ర విడుదలకు అనుమతిని నిరాకరించిన విషయం తెలిసిందే. హిందూ దేవతామూర్తి అయిన సీతాదేవికి మరోపేరైన జానకి పేరును లైంగిక వేధింపులు ఎదుర్కొన్న మహిళ పాత్రకు పెట్టడం మతపరమైన మనోభావాలను కించపరచడమేనని సెన్సార్ బోర్డ్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సినిమా విడుదలకు అనుమతిని కోరుతూ చిత్ర బృందం కేరళ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్ట్%ొ% సెన్సార్ బోర్డ్ వైఖరిని తప్పుబట్టింది. 'రేపిస్టు పాత్రలకు రామా, కృష్ణ, జానకి లాంటి పేర్లు పెడితే అభ్యంతరం చెప్పడంలో అర్థం ఉంది. కానీ ఈ సినిమాలో ఓ మహిళ న్యాయం కోసం పోరాటం చేస్తున్నది. ఆమె పాత్ర పేరుకు అభ్యంతరం ఎందుకు? అసలు జానకి అనే పేరు పెట్టడంలో తప్పేముంది? అని హైకోర్టు ప్రశ్నించింది. సెన్సార్ బోర్డ్ వైఖరి చూస్తుంటే దర్శకులు ఎలాంటి కథల్ని ఎంచుకోవాలో, ఎలాంటి టైటిల్స్ పెట్టాలో వారే నిర్ణయించేలా ఉన్నారని హైకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పాత్రలకు తగిన పేర్లు పెట్టుకునే స్వేచ్ఛ, అధికారం దర్శకులకు ఉంటుందని, ఆ విషయంలో సెన్సార్ బోర్డ్ జోక్యం తగదని, ఇది ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమేనని హైకోర్టు పేర్కొంది. సెన్సార్ బోర్డ్ వివాదం నేపథ్యంలో గత నెల 27న విడుదల కావాల్సిన 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విడుదల వాయిదా పడింది.





# పవన్‌కల్యాణ్ అభిమానిగా కనిపిస్తా!

నితిన్ హీరోగా శ్రీరామ్‌వేణు దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించిన చిత్రం 'తమ్ముడు'. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రధారులు. ఈ నెల 4న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ అంతా సందడి చేశారు. ఈ ఈవెంట్‌లోనే థియేట్రికల్ ట్రైలర్‌ని కూడా లాంచ్ చేశారు. ఇదిలావుంటే.. మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర కథానాయికల్లో ఒకరైన సప్తమి గౌడ విలేకరులతో ముచ్చటించారు. 'కాంతార' తర్వాత దర్శకుడు శ్రీరామ్‌వేణు నుంచి 'తమ్ముడు' మూవీ కోసం కాల్ వచ్చిందని, హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్‌లో ఓకే అయ్యాక కథ, డైలాగ్ వెర్షన్ చెప్పారని సప్తమీ గౌడ తెలిపారు.



# పేస్కేల్ అమలు చేయాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా పట్టణ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం (మెప్మా) ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతిపత్రం నల్లగొండలో బుధవారం సమర్పించారు. నల్లగొండ జిల్లా మెప్మా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోతేపాక బక్కయ్య, ఏడిఎంసిలు పద్మ సరిత, జిల్లా మెప్మా కంప్యూటర్ ఆపరేటర్ జోష్నా పాల్గొన్నారు.

# రోడ్లు బురదమయం





**మిర్యాలగూడ, జూలై 2 అక్షిత ప్రతినిధి :**

రోడ్లు బురద మయం కావడంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అధికారులు బుధవారం పరిశీలించారు. వర్షాలు రావడం వలన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ వేసిన చోట మట్టి కుంగి పోవడం వలన ప్రజలకు రాక పోకలకు అంతరాయం కలుగుతున్నదని కమిషనర్ జి.శ్రీనివాస్ కు కంప్లైంట్ రావడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వెంకన్నలు ఈదులగూడ పెట్రోల్ పంప్ ఎదురుగా మయూరి నగర్ రోడ్డు , మూడో వార్డు తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలని పరిసర ప్రాంతాలలో స్వయంగా పర్యవేక్షించి మున్సిపల్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ లకు వర్షాల కారణంగా ఇలాంటి రోడ్లకు మట్టి లేదా డస్ట్ మొరం వేయించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.

# బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

## 17న రైలురోకో చేసి తీరుతాం

## ఖమ్మంలో పోస్టర్

## ఆవిష్కరించిన కవిత

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం – బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు.

# ఇంటర్ పూర్తికి పక్కా ప్రణాళిక

## డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి

## చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు

## విద్యా శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం పక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ పక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల పక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

## తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

## దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

## రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్దం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ద సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 3 జులై 2025 పేజీలు : 8

## మున్సిపల్ ఆర్థిక పరిపుష్టికి కృషి



వార్త 8లో

# నల్గొండ సమగ్రాభివృద్ధికి కృషి

**మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**

నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేం దుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహి ంచిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.



వార్త 2లో



## నీర్నెములలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

వార్త 8లో



## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు.....

వార్త 8లో

## ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల పనితీరు పరిశీలించిన కలెక్టర్ డా, సత్య శారద



వార్త 3లో

# 12వేల కోట్లతో హ్యామ్ రోడ్లు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



వార్త 8లో



## ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు సంబరాలు

వార్త 8లో

# నల్గొండ సమగ్రాభివృద్ధికి కృషి

## మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. అధికారులు ఆయా పథకాలకు లబ్ధిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ -మల్లేపల్లి -దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కింద కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ,ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని , విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేలకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.రాచకాలవల గుర్రపుడెక్కలతో నిండిపోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారునల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్ట్ ల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డిపిఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, డొంకతండ, బోయగూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు . రాచకాలువకు ఇన్చార్జి ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని, రుద్రమదేవి చెరువు 800 మీటర్లు తీస్తే చెరువు నిండుతుందని అందువల్ల వీటిపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరిన మేరకు మంత్రి వెంటనే ఈ విషయంపై చర్య తీసుకుంటామని తెలిపారు.దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పెండ్లిపాకల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, ఐటిపాముల భూసేకరణ పూర్తి చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు పరిధిలోని శివన్న గూడెం ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రెండో విడత ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ,ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్న వారికి సడలింపు ఇవ్వాలని ,సంస్థాన్ నారాయణపూర్ లో ఇసుక కొరత ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల ,విద్య, వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, భూభారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు .ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల పనితీరు పరిశీలించిన కలెక్టర్ డా, సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నెక్కొండ మండలంలోని సాయిరెడ్డిపల్లి, రెడ్లవాడ గ్రామాలను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని, అంగన్వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నాణ్యతను మేస్త్రీ లతో మాట్లాడి సామగ్రి ఎలా వాడుతున్నారు, నాణ్యత పరిమాణాన్ని పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మేస్త్రీలకు పలు సూచనలు ఇచ్చారు. 600 స్క్వేర్ ఫీట్లలోపే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, దశలవారీగా పరిశీలిస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల నోడల్ ఆఫీసర్ మరియు జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లను ఆదేశించారు. సాయిరెడ్డి పల్లిఅంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాల్సిం దిగా పలు సూచనలు చేశారు. ఎత్తుకు తగిన బరువు ఉండేలా పౌష్టిక ఆహారాన్ని అందించాలని,హాజరు శాతాన్ని పెంచేలా చూడాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఐ ఎఫ్ పీ ప్యానెల్ (ఇంటర్నెట్ ఫ్లాట్ ప్యానెల్) లో బోధన ఎలా ఉందని పిల్లల మాటల్లో తెలుసుకోని, ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా టెక్నికల్ ఈక్విప్మెంట్తో పాటు ఏఐ బోధనలు అందించడం జరుగుతున్నదని ఇట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం అనేది పిల్లల ఉజ్వాల భవిష్యత్తుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెడ్లవాడ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్య బోధన,ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఏ, ఐ సాంకేతికత ద్వారా ఆంగ్ల బోధన ఎలా ఉంది అని పిల్లలతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి టీచర్ గా విద్యార్థులకు పలు అంశాలపై



బోధించారు. రెడ్ల వాడలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారంగా భోజనం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన మధ్యాహ్నం భోజనం అందించాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు.సాయి రెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల విద్య బోధన, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు అనుకూలంగా లేనందున మరమ్మతులు చేయించుటకు చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు. ఈ సందర్శనలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, హౌసింగ్ పీడీ గణపతి, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ప్రారంభమైన మొహరం ఉత్సవాలు



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పాతబస్తీలో బుధవారం నుండి మొహరం పర్వదినం సందర్భంగా జరిగే పీర్ల పండుగ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలోని ఆయా వార్డులలో పీరీలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అనంతరం స్థానిక మసీదు వద్ద ఉన్న పీర్ల కొట్టం వద్ద నెలకొల్పారు ప్రతిరోజు ఉదయం తెల్లవారుజామున గ్రామంలో పీర్లను ఊరేగిస్తారు అలాగే సాయంత్రం వేళ పీర్ల కొట్టడం వద్ద అసేదుల అంటూ పాటలు పాడుతూ హేల్వాను ఆడుతూ ప్రజలు కులమతాలకు పలు రకాల దప్పు స్టెప్పులతో ధ్యాన్సులు చేస్తారు ఈ ఉత్సవాన్ని ప్రజలందరూ ఆసక్తిగా తిలకిస్తారు ప్రతి సంవత్సరం ఈ పండుగను హిందూ ముస్లింలు ఐక్యతగా నిర్వహించుకుంటారు ఈ సందర్భంగా మొహరం పండగ ఉత్సవ నిర్వాహక ముజే వార్ రషీద్ ఖాన్ తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఫోన్ ఇన్ కార్యక్రమంలో స్పందించిన ఎమ్మెల్యే.

**వనపర్తి,అక్షిత ప్రతినిధి.**

వనపర్తి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజల నుండి వచ్చిన ఫోన్ల ద్వారా ప్రాంతీయ సమస్యలను శాసనసభ్యులు స్వయంగా తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హిందూ స్మశానవాటిక స్థల కేటాయింపు, పీర్లగుట్ట చదును వంటి సమస్యలను పలువురు ఫోన్ ద్వారా వివరించారు. జిల్లా కేంద్ర పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని పలువురు కోరారు.వినిపించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి, వెంటనే స్పందించాలని సూచించారు. సమస్యలపై కార్యాచరణ తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజా పరిపాలనపై నమ్మకం పెరిగేలా ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ సమస్యలను నేరుగా తెలియజేయొచ్చని, అందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టుపట్టించిన రేవంత్

**-ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించిందేమీ లేదు**

**-ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో భ్రష్టుపట్టించినారని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లాఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు అన్నారు.నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత తొందరగా భ్రష్టు పట్టిన ప్రభుత్వం తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వ్యవహరిస్తున్న ఈ జిల్లాకి వారు ఉద్ధరించింది కూడా ఏమి లేదన్నారు.కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత భక్త రామదాసు ప్రాజెక్ట్ ను రికార్డు టైమ్ లో మొదటగా పూర్తి చేశారు. 67లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించి 90% పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు కావలసిన నిధులు సమకూర్చి సత్వరమే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.గ్రామాలలో సర్పంచులు లేరు పారిశుధ్యం పడకేసింది. వర్షా కాలంలో ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడకుండా కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని మరియు నిధులు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఏదో యొక్క బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ గొడవ పెడితే కానీ కేబినెట్ మినిట్స్ ఇస్తామని ఒప్పుకున్నారు. మీడియా ముసుగులో కొంతమంది తెలంగాణ వ్యతిరేకులు కేసీఆర్ కుటుంబం పై పిచ్చి రాతలు రాస్తున్నారు. కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పిచ్చి పిచ్చి థంబ్నెల్స్ పెడుతూ విష ప్రచారం చేస్తున్న మీడియా ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాను. మీ టీఆర్పీ ల కోసం ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తే, మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు.ఈ మీడియా సమావేశంలో నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మండల నాయకులు నంబూరు సత్యనారాయణ కోటి సైదిరెడ్డి కోటి శ్రీనివాసరావు మరికంటి రేణుబాబు అనగాని నరసింహారావు వాజిద్ ఎలమంద తదితర నాయకులు పాల్గొన్నారు.



# వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఈ.శివ కుమార్ యాదవ్, ఎస్ఐ పెద్దమందడి

**వనపర్తి,అక్షిత ప్రతినిధి :**



ఎడతెరిపి లేకుండా గత రెండు మూడు రోజుల నుండి, కురుస్తున్న వర్షాల వల్ల పెద్దమందడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం రోజు ఎస్ఐ మాట్లాడుతూ.. రాష్ట్ర వాతావరణ శాఖ రాబోవు రెండు మూడు రోజుల వరకు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. రైతులు, వినియోగదారులు, సొంతంగా విద్యుత్తుకు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని తెలిపారు. తెగిపడినా, వేలాడుతున్నా, వదులుగాను, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను గమనించిన వెంటనే విద్యుత్ అధికారుల కు వెంటనే సమాచారం ఇచ్చి, ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని సూచించారు. ఇండ్లలో బట్టలు ఆరవేసి ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, అలాగే ఇంటి ముందర, పక్కల గాని రేకులకు, విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని, కనుక స్తంభం నుంచి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండముకు, రేకులకు తగలకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ముఖ్యంగా పశువుల యజమానులు మేతకు తీసుకెళ్లినప్పుడు కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాల దగ్గరికి వెళ్లకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టి, తడిచేతులతో మాట్లాడి తాకడం వల్ల కరెంటు షాకుకు గురై చనిపోతున్నారని చార్జింగ్ ఆఫ్ చేసి మాట్లాడవలసిందిగా ప్రజలను కోరారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం, నాణ్యత లేని వ్యవసాయ పంపు చెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వ్యాల ను , సర్వీస్ వైర్లకు మొదలగు వాటి దగ్గరికి స్తంభాల దగ్గరికి ఎట్టి పరిస్థితులో వెళ్ళకూడదు అని హెచ్చరించారు. వ్యవసాయ మోటార్లకు, గృహాలకు నాణ్యత గల, అతుకులు (జాయింట్స్) లేని సర్వీస్ వైర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి పరిధిలోని విద్యుత్ సిబ్బంది లైన్మెన్, సబ్ స్టేషన్ విధిగా ఫోన్ నెంబర్లు పెట్టుకోవాలని, మనం తీసుకునే జాగ్రత్తల వల్ల ప్రమాదాలు సగ భాగం అరికట్టవచ్చని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివ కుమార్ యాదవ్ అన్నారు.

# వానాకాలం సీజన్ యూరియా కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి

## పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



ఈ వానాకాలం సీజన్ లో తీవ్రంగా యూరియా కొరత ఏర్పడే ప్రమాదం వున్నదని యూరియా కొరత రాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ,ఇప్పటికే యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వానాకాలం ప్రారంభం లోనే ఇలా ఉంటే, ఇక ముందు, ఎలా ఉంటుందోనని ఆలోచిస్తేనే భయంగా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలో తీసుకొని రాబోయే రోజుల్లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని, అలాగే అధిక ధరలకు అమ్మకుండా చూడాలని, ప్రభుత్వం అందుకు తగ్గ ప్రణాళికలను తయారు చేసుకొని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# డ్రైనేజీ లేక సిసి రోడ్డుపైనే నిలిచిన వర్షపు నీరు

## మురిగి నీరుతో కాలనీవాసులు అవస్థలు

## డ్రైనేజీ నిర్మించాలి.. కాలనీ వాసి నోముల ఉపేందర్



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**



అడ్డగూడూరు మండల కేంద్రంలో మర్రిగడ్డ గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్ నుంచి ధర్మారం మెయిన్ రోడ్డు వరకు ఉన్న కాలనీకి డ్రైనేజీ లేక వర్షాలు కురిసినప్పుడల్లా సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తుందని, కాలనీ మొత్తం జలమయమై పల్లపు ప్రాంతంలో నీరు పారుదల లేక నిలిచిపోవడంతో కుంటగా తయారవుతుందని కాలీనికి చెందిన నోముల ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లేకపోవడం వల్ల ఇండ్లలో వాడుకునే నీరు కూడా వచ్చి సిసి రోడ్డుపైనే పారుతుందన్నారు.నీరు నిలిచిపోవడంతో మురిగి నీరుగా మారి కంపు వాసన కొడుతుందని దీనివల్ల దోమలు,ఈగలు బెడద ఎక్కువైతుందని అన్నారు. దోమలు, ఈగలు వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ కాలనీలో డ్రైనేజీ నిర్మించాలని కోరుతున్నారు.

# సామాజిక కార్యకర్తను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**

వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బుధవారం నాడు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా నూతనంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులుగా వెంకట్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించరు ఆయన మాట్లాడుతూ మా సొంత మండలం పక్క గ్రామమైన వెంకట్ గౌడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజలకు తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా పత్రిక రంగంలో కూడ తన సేవలను కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు.



# సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు..



# ఆయిల్ పామ్ సాగుకు 1500 ఎకరాల లక్ష్యం

## కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు ఆయిల్ పామ్ సాగుకై నిర్దేశించిన 1500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యాన్ని సాదించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఫ్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ, జోనల్ మేనేజర్ , ఏరియా మేనేజర్ , ఫీల్డ్ సిబ్బంది , లక్ష్యం సాధించే విధంగా కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2021 సంవత్సరం లో నాటిన ఆయిల్ పామ్ తోటల నుండి, ఆయిల్ పామ్ తాజా గెలల దిగుబడులు మొదలయ్యాయని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 250 ఎకరాలలో 37 మంది రైతుల నుండి 410 టన్నుల గెలలను ఆయిల్ పామ్ కంపెనీ వారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేశారని వివరించారు. ప్రభుత్వం ప్రతి నెల ఒక ఫార్ములా ప్రకార%శీ% అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్ ధరలను అనుసరించి రైతుల వద్ద




ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కల్లెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దిశించబడిన 1500 ఎకరాల లక్ష్యం కు గాను, ఇప్పటి వరకు 438.50 ఎకరాలకు, పరిపాలన మంజూరి చేసి 55 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను నాటడము జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల సాగు పై రాష్ట్ర ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు సమిక్షిస్తునట్లు ఆమె తెలిపారు. ఉద్యాన శాఖలో ఫీల్డ్ సిబ్బంది లేకపోవడముతో మండల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ లెవెల్ ఏఈఓల సహాయముతో ఆయిల్ పామ్ రైతుల గుర్తింపు చేపట్టేందుకు సమావేశంలో చర్చించి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎకరాకు సుమారుగా 50 వేల రూపాయల వరకు, మొక్కలపైనా, డ్రిప్ పైన, 4 సంవత్సరాల వరకు అంతర పంట మెయింటెనెన్స్ కు సబ్సిడీ రూపేణా ప్రభుత్వం నుండి సహాయం లభిస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీపై అవగాహనా కల్గించి పంట మార్పిడిగా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించాలని అధికారులకు నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేయాల్సిన ధరలను నిర్ణయిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూడా పని దినాలు, కొంత నగదు సబ్సిడీ తో ఆయిల్ పామ్ తోటలు నాటుటకు ప్రొత్సాహక%శీ% కల్పిస్తునట్లు తెలిపారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధాన%శీ% తో మొక్కల సరఫరా, మొదటి 4 స%శీ%వత్సరాల వరకు అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా కట్టించి, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశ%శీ%లో ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు రామ లక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి కె.వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ ఉద్యాన అధికారులు, ఫ్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలి

### 4న చలో సెక్రటేరియట్

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

మిర్యాలగూడ, జూలై 2 అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిర్యద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4న జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు హాజరై చలో సెక్రటరియేట్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందనీ ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి రూ.4000లు నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ 2న లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధనకై ఈ నెల 4న జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు పతని శ్రీను, నాగేంద్రప్రసా ద్, వదుద్, బిక్షం, వినోద్, బాబు, ఆశీర్వాదం, శ్రీను పాల్గొన్నారు.



# కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

## ప్రధానికి లక్ష పోస్ట్ కార్డ్ పంపిస్తాం

## జేరిపోతుల పరశురామ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలనిఅన్నారు.కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై ఈరోజు సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికి ఈ అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బి ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది. అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు అర్బీఐ లేదుఅని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది. జాతీయ జెండారూపాకల్పన కమిటీ ఏర్పడ్డరోజు జాతీయ జెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లక్ష మంది తో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం, బి ఆర్ యస్ వి రాష్ట్ర నాయకులు ఎర్రుపల మహేష్, మాజీ యం పి టి సి లింగంపల్లి కనుకరాజు, ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు గడిపే బాలనర్సయ్య, మాదిగ దర్శనం, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిముచ్చాల గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



కొమురవెల్లి మండలంలో గల మరి ముచ్చల గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తీసి విధి లేట్లు వేయాలని.సిపిఎంపార్టీ మర్రి ముచ్చల గ్రామ కమీటి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరించకపోవడంతో గ్రామంలోని అన్ని వార్డులలో చెత్త పేరుకుపోయింది. వర్షాకాలం కావడంతో చెత్త ఎక్కువగా ఉండటం వలన ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు విపరీతంగా ఉంటున్నాయి. దానితో గ్రామంలోని ప్రజలకు అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నది. గ్రామంలో వెంటనే చెత్త ట్రాక్టర్ నడిపి చెత్తను తీసుకుపోవాలి. గ్రామంలో చాలా వార్డులలో వీధిలైట్లు వెలగడం లేదు. అసలే వర్షాకాలం కావడంతో గడ్డి పెరిగి విష సర్పాలు తిరిగే ప్రమాదం ఉన్నది. రాత్రిపూట ప్రజలు బయటకు రావాలన్న ఎక్కడ ఏది ఉన్నదో తెలియక భయాందోళనలతో రాత్రిపూట ఏదైనా పని ఉంటే బయటకు రావడం జరుగుతుంది. కావున గ్రామంలోని అన్ని వార్డులలో వీధిలైట్లు వేసి, గ్రామములో పేరుకుపోయిన చెత్తను వెంటనే తీసివేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బద్దిపడగ కృష్ణారెడ్డి, బి.సురేందర్ రెడ్డి, జే.సత్తయ్య, ఎస్ బాలయ్య, పి బాలరాజు, పి దుర్గయ్య , ఎం మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, బి సత్తయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

## -ప్రధానికి లక్ష పోస్ట్ కార్డ్ పంపిస్తాం

## -డా జేరిపోతుల పరశురామ్

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై ఈరోజు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికి ఈ అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బి ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు అర్బీఐ లేదుఅని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది. జాతీయ జండ రూపాకల్పన కమిటీ ఏర్పడ్డరోజు జాతీయ జండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లక్ష మంది తో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మర్పిస్ రాష్ట్ర నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, మాదిగ అధికార ప్రతినిధి తుడుం ప్రశాంత్, అంబేద్కర్ సంఘ నాయకులు తుడుం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి.

## - స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

## - జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ”700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. రామన్నపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి మా స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరి ంచుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి,చోల్లేటి చంద్రశేఖర్ చారి మారోజు రాఘవాచారి శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు,



కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.

# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## -ఖర్గే పర్యటన విజయవంతం పై



## కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ మండల గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి చక్కిలం రాజేశ్వర్ రావు దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4 న హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి చక్కిలం రాజేశ్వర్ రావు దైద రవీందర్ లు మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవీధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ డివిజన్ మండల గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య మొక్కా శేఖర్ గౌడ్ బొడ్డు బొందయ్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సయ్యద్ గౌస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ మిక్కిలినేని నరేంద్ర సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ సెల్ బాణాల లక్ష్మణ్ నరాల నరేష్ షేక్ అబ్బాస్ జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాయిపేట్ కు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు




నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వరుస చైను స్నాచింగ్ లకు పాల్పడుతున్న క్రమంలో మట్టెవాడ, సుబేదారి హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏడు కేసులు నమోదు అయి అరెస్టు అయినాడనీ సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాలు విక్రయానికి పాలుపడుతునట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని ఇదే క్రమంలో నేడు రెండవ పిడి యాక్ట్ నమోదు చేశారని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఆర్థిక సాయం అందించిన గణేష్ ఫ్రెండ్స్ యూత్

**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి పట్టణానికి చెందిన కాంపిలి రాములమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోవడంతో గణేష్ ఫ్రెండ్స్ యూత్ సహకారంతో ఆ కుటుంబానికి 12, వేల రెండు వందల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# నీర్నెములలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు అధికారులు నాయకులతో కలిసి బుధవారం ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అధికారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేష్, తాజా మాజీ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, నోముల ధనలక్ష్మి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవుల క్రాంతి,నోముల విష్ణు,సుర్వి అశోక్, గ్రామ నాయకులు ముత్యాల శివ, నోముల స్వామి,నోముల శివ,సుర్వి భాను, నోముల క్రిష్ణ, ఓర్సు తిరుమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు.....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

బుదవారం గట్ల మల్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోశారు. ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని 10 సంవత్సరాల తర్వాత గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని అర్హులైన వారందరికీ నాలుగైదు రోజుల్లో ప్రొసిడింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ కర్ణ కంటి రవీంద్ర చారి గ్రామ అధ్యక్షులు మాటూరి మల్లేశం రాగుల మైసయ్య గ్రామ కార్యదర్శి లలిత హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుసుంబ రాజేశం,ఎర్ర రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు సంబరాలు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోరింటాకు పెట్టి దాని విశిష్టతను వివరించారు. పాఠశాలలో గోరింటాకు పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ గౌడ్, రమాదేవి, విద్య వాలంటీర్ స్రవంతి, మవీనా, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఆర్థిక పరిపుష్టికి కృషి

## కమీషనర్ జి. శ్రీనివాస్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో చెత్త ఏరుకునే వారు నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైస్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (ఎన్ఎఎమ్ఎస్టిఇ, నమస్తే) ను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చెత్తా ఏరుకునే వారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్యంలో స్వచ్ఛంద భాగస్వామ్యులుగా ఉన్న సుమారు 200 మంది నమస్తే పథకంతో లబ్ధి పొందాలని కోరారు. మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, నమస్తే నోడల్ ఆఫీసర్ శ్వేత మాట్లాడుతూ నమస్తే కింద చెత్తా ఏరుకునే వారు, నిరుపయోగ కార్టన్లు, స్క్రాప్ కొనుగోలు చేసే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద పావలా వడ్డీకి 5 లక్షల రూపాయలు ఋణ సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు వైద్యానికి చేయూత, 60 ఏళ్లు పూర్తి చేసుకున్న వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుందని, అదేవిధంగా పిల్లలకు విద్యా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు.



నమస్తే పథకాన్ని సవివరంగా వివరించారు, సద్వినియోగం చేసుకుని జీవితాలు బాగు చేసుకోవాలని నవజీవన్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, పి.లక్ష్మీకాంతమ్మ కోరారు. సమావేశంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జీ.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 12వేల కోట్లతో హ్యామ్ రోడ్లు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40%, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమ ంజిల్ లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని , మొదటి దశలో 5190 కోట్లతో, రెండవ దశలో 7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా 15 వేల కోట్ల రూపాయలతో, మొత్తం 29 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈల నియామకానికి టీజిఎస్పీఎస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 12వేల కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ శాఖ ల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య , ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమతో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వరరావు ఈఈలు, డిఈ లు,అసిస్టెంట్ ఇంజనీర్లు ,తదితరులు ఉన్నారు.



